ఘనంగా గోకులాష్టమి


డిచ్‌పల్లిలో ఉట్టి కొడుతున్న యువకులు


సిరికొండలో..


అన్నాసాగర్‌పల్లిలో..


మంచిప్పలోని జ్ఞానోదయ పాఠశాలలో..


నగరంలోని ఆర్యసమాజంలో యజ్ఞం


వీహెచ్‌పీ కార్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు


సికింద్రాపూర్‌లో ..


నగరంలోని కంఠేశ్వర్‌లో గల మురళీకృష్ణ ఆలయంలో భక్తుల సందడి


ఐటీఐ గీతాభవనంలో కృష్ణుడి విగ్రహం

సాక్షి, నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్‌నియోజకవర్గాల్లో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి ఘనంగా జరుపుకున్నారు. ఆ బాల గోపాలుడికి ఆబాల గోపాలం ప్రత్యేక పూజలు చేశారు. కృష్ణ మందిరాల్లో భక్తుల సందడి నెలకొంది. మహిళలు తమ పిల్లలను గోపిక, కృష్ణుడి వేషంలో అలంకరించి మురిసిపోయారు. పలు గ్రామాల్లో యువకులు ఉట్టి కొట్టారు.




మోక్షిత్, డిచ్‌పల్లి


అద్విక, ఘన్‌పూర్


జాన్విక, ఘన్‌పూర్


రియా, కంజర్


ధర్మారం(బి)లో..


అవన్‌కృష్ణన్, కోటగల్లి


పవన్, దుబ్బా



ఇస్కాన్ ఆధ్వర్యంలో..


బస్వా గార్డెన్‌లో నృత్యం చేస్తున్న చిన్నారులు


పాల్గొన్న భక్తులు

నిజామాబాద్ సిటీ.. ఇస్కాన్ ద్వారక నగర్, నిజామాబాద్ ఇస్కాన్ కంఠేశ్వర్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి మహోత్సవం అధ్యక్షులు సిద్ధ బలరాం దాసు, రామనందరాయ్ గౌర దాసు ప్రభు జీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వినాయకనగర్‌లోని బస్వా గార్డెన్‌లో, విజయలక్ష్మి కల్యాణ మండపంలో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో నిర్వహించిన డ్రాయింగ్ అండ్ పెయింటింగ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలు అందజేశారు. సంకీర్తన, భజనతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. బీజేపీ కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ, స్వామి యాదవ్, బలరాం ప్రభుజీ, రాజ్‌కుమార్ ప్రభుజీ, నిత్యానందరాం పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

నిజామాబాద్‌నాగారం: విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర మరువలేనిదని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని లయన్స్ జిల్లా అదనపు కార్యదర్శి కరిపె రవీందర్ పేర్కొన్నారు. గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్, జేసీఐ ఇందూర్ ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా పద్మశాలి సంఘ భవనంలో గురుపూజోత్సవం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పది మంది ఉపాధ్యాయులను సన్మానించారు. లయన్స్ ఏరియా కో ఆర్డినేటర్ పి లక్ష్మీనారాయణ, జిల్కర్ విజయానంద్, చింతల గంగాదాస్, మచ్చ రవీందర్, ప్రశాంత్, పుల్గం హన్మాండ్లు, నయన్, లావణ్య, సుకన్య, రవీందర్ గుప్తా పాల్గొన్నారు.

ఇందూరు తిరుమలలో గోకులాష్టమి వేడుకలు

మోపాల్: మండలంలోని నర్సింగ్‌పల్లి లోగల ఇందూరు తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం సాయంత్రం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు సినీ నిర్మాత దిల్‌రాజు దంపతులు, బలగం నిర్మాత హర్షిత్‌రెడ్డి దంపతులు, బలగం నటుడు మైమ్ మధు, ఆలయ ప్రధాన ధర్మకర్త ఇందూరు అన్నమయ్య నర్సింహారెడ్డి హాజరయ్యారు.


ఇందూరు తిరుమల గోకులాష్టమి వేడుకల్లో సినీ ప్రముఖులు

దేశ సమైక్యత కోసం రాహుల్‌గాంధీ యాత్ర



స్వీట్లు పంపిణీ చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు, సిరికొండలో బైక్ ర్యాలీ..

ఖలీల్‌వాడి: దేశాన్ని మతం పేరుతో విభజించడానికి బీజేపీ కుట్ర చేస్తే, రాహుల్ గాంధీ దేశ సమైక్యత కోసం భారత్‌జోడో యాత్ర చేపట్టారని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్ర మొదలు పెట్టి ఏడాది అయిన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్ వద్ద టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్, అంతిరెడ్డి రాజారెడ్డి, వేణు రాజ్, జావిద్ అక్రమ్, రత్నాకర్, కేశ మహేష్, అబుద్వీన్ అబ్దుల్లా, అబ్దుల్ ఏజాజ్, యాదగిరి, ఈసా, ఉష, విజయపాల్‌రెడ్డి, రామకృష్ణ, కైసర్ పాల్గొన్నారు.

మోపాల్: రాహుల్‌గాంధీ జోడో యాత్రతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపారని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో నాయకులు పాదయాత్ర నిర్వహించారు. సాయిరెడ్డి, దివాకర్ హుస్సేన్, సుధాకర్‌రెడ్డి, దశరథ్, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇందల్వాయి: రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు ఏడాది పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుడు అరికెల నర్సారెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. నవీన్‌గౌడ్, సుధాకర్, గంగాధర్, గంగారెడ్డి, సంతోష్‌రెడ్డి, గంగమణి పాల్గొన్నారు.

సిరికొండ: సిరికొండలో కాంగ్రెస్ నాయకులు గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. బాకారం రవి, మల్లేష్‌యాదవ్, నర్సారెడ్డి, నర్సింగ్, భూషణ్‌రెడ్డి, రమేష్, ఆసిఫ్, సంతోష్‌నాయక్, గౌస్, జాఫర్, సంతోష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె



తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు ఉన్నత విద్యలో కీలకపాత్ర పోషిస్తున్నారని వారిని రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గత వంద రోజులుగా చేపడుతున్న ఆందోళనలలో భాగంగా తెయూలో కాంట్రాక్ట్ అధ్యాపకులు చేపట్టిన సమ్మె గురువారం మూడో రోజుకు చేరుకుంది. కాంట్రాక్టు అధ్యాపకులు టెంటు కింద భోజనం చేస్తూ నిరసన తెలిపారు. కాంట్రాక్ట్ అధ్యాపకుడు కిరణ్ రాథోడ్ తల్లిదండ్రులు కిషన్–రాధికలు టెంట్ వద్దకు వచ్చి సమ్మెకు సంఘీభావం తెలిపారు.

బెల్గాం ఎమ్మెల్యేను కలిసిన ధన్‌పాల్



సుభాష్‌నగర్: నిజామాబాద్, జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జిగా నియమితులైన తర్వాత మొదటిసారిగా జిల్లాకు విచ్చేసిన కర్ణాటక రాష్ట్ర బెల్గాం సౌత్ ఎమ్మెల్యే అభయ్ కుమార్ పాటిల్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అర్బన్ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులపై చర్చించారు. అందరినీ కలుపుకుని ముందుకు సాగాలని, పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని ధన్‌పాల్ సూర్యనారాయణకు అభయ్ కుమార్ పాటిల్ సూచించారు.

రైల్వేగేట్ మూసివేత సరికాదు

ఖలీల్‌వాడి: రైల్వేగేట్ మూసివేతతో పేద రిక్షా కార్మికులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతారని వెంటనే తెరవాలని సీపీఐ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. గురువారం రైల్వేగేట్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసనకు సీపీఐ నాయకులు మద్దతు పలికారు. నాయక్వాడ్ నర్సయ్య, జన్నారపు రాజేశ్వర్, దేవిక, కోనేరు సాయి కుమార్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,850	వెండి (కిలో)	77,000
22 క్యారెట్స్	56,101	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	25	50
బెండకాయ	8	16	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	8	16	దోసకాయ	10	20
దొండకాయ	12	24	ఆలుగడ్డ	15	30
బిర్నీసుకాయ	20	40	గోబిగడ్డ	10	20
కాకరకాయ	20	40	గోబిపువ్వు	20	40
వంకాయ	12	24	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	20	40
కొత్తిమీర	50	70	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	30	50			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఖుషి 10.20
	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి: 1.25 7.30
	జవాన్(హిందీ): 4.20
స్క్రీన్-2	జవాన్ 10.20
	ఖుషి 1.20,7.30
	ది నన్-2(ఇంగ్లీష్)2డీ: 4.35 ,10.45
స్క్రీన్-3	జవాన్(హిందీ)- 10.10, 1.30,7.40,10.50
	జవాన్(తెలుగు)- 4.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	జవాన్(హిందీ): 10.30,5.40,9.15
	జవాన్(తెలుగు)-2.05
స్క్రీన్-2	జవాన్(హిందీ): 10.30, 5.40,9.15
	జవాన్(తెలుగు)-2.05
స్క్రీన్-3	జవాన్(తెలుగు)- 11.05
	ఖుషి(తెలుగు)- 2.40,6.05
	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి 9.30
స్క్రీన్-4	జవాన్(హిందీ)- 9.45
	ది నన్-2(ఇంగ్లీష్)- 1.50,7.35
	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి 4.25
	ఖుషి -10.10
దేవి	ఖుషి
నటరాజ్	జవాన్(హిందీ)
లలితామహల్	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి
విజయ్	జైలర్

రెండు బైక్‌లు ఢీ: ఇద్దరికి తీవ్ర గాయాలు

డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లి రహదారిలో రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలైనట్లు ఎస్సై మహేశ్ గురువారం తెలిపారు. మండలంలోని మిట్టాపల్లి తండాకు చెందిన బాదావత్ మల్లేందర్ తన బైక్‌పై అదే తండాకు చెందిన బుక్యా మహేశ్‌తో సాంపల్లికి వెళ్లి తిరిగి వస్తుండగా మిట్టాపల్లి రహదారిలో రాంగ్‌రూట్‌లో వస్తున్న మరో బైక్ వీరిని ఢీకొన్నది. ఈ ఘటనలో మల్లేందర్, మహేశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. మల్లేందర్ భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న టాటా ఏస్

ఖలీల్‌వాడి: నగరంలోని బోర్గాం(పి) రహదారిపై బైక్‌ను టాటా ఏస్ ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై సంజీవ్ గురువారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. బైక్‌పై బోర్గాం గ్రామానికి వస్తున్న కొత్తరాజారెడ్డిని మోపాల్ నుంచి అతివేగంగా వస్తున్న టాటా ఏసీ వాహనం ఢీకొన్నది. ఈ ఘటనలో రాజారెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. రాజారెడ్డి సోదరుడు రాజప్రకాశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

శ్రీ యోగేశ్వర కాలనీ ఏర్పాటు

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ ఒకటో వార్డును శ్రీ యోగేశ్వర కాలనీగా ఏర్పాటు చేసుకున్నారు. ఎవరికైనా అడ్రస్ చెప్పాలంటే కాలనీ వాసులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో కాలనీ వారంతా కలిసి గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని శ్రీయోగేశ్వర కాలనీ అనే బోర్డు ఏర్పాటు చేసుకున్నారు.

'విశ్వశాంతి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి'

నిజామాబాద్‌అర్బన్: నాగారం ప్రాంతంలో చైతన్య పాఠశాల విద్యార్థి బస్సు కింద పడి మృతి చెందిన ఘటనలో విశ్వశాంతి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జ్వాల కోరారు. ఈ మేరకు గురువారం ఎంఈవోకు ఫిర్యాదు చేశారు. విశ్వశాంతి పాఠశాల బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపడంతోనే చిన్నారి మృతి చెందిందన్నారు.

మొక్కలు నాటాలి



నిజామాబాద్ సిటీ: మొక్కలు ప్రకృతి వరాలని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పతంజలి యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న అన్నారు. గురువారం స్థానిక గీత భవనంలో శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకుని తులసి, పింప, జామ, అల్లనేరేడు, ఉసిరిక మొక్కలను నాటారు. చంద్రశేఖర శర్మ, లక్కంరెడ్డి, పోతన్న పాల్గొన్నారు.

ఆర్‌యూబీలో నీరు.. వాహనదారుల పాట్లు





నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ నగరంలో ప్రతిష్టాత్మకంగా రైల్వే అండర్ బ్రిడ్జి(ఆర్‌యూబీ) పనులు చేపట్టారు. రూ.కోట్లలో డబ్బులు వెచ్చించి రెండేళ్ల పాటు నిర్మాణం చేపట్టారు. వర్షపు నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అయినా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఆర్‌యుబీ కింద నీరు నిల్వ ఉంటుంది. గురువారం ఉదయం కురిసిన వర్షానికి బ్రిడ్జి కింద ఇలా నీరు నిలిచి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

క్లుప్తంగా

వర్గీకరణతోనే మాదిగల అభివృద్ధి



నిజామాబాద్‌నాగారం: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల అభివృద్ధి సాధ్యమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్ మాదిగ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల విశ్రాంతి భవనంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జిల్లా సమావేశం జిల్లా ఇన్‌చార్జి శనిగారపు మురళి కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రమోద్, ప్రధాన కార్యదర్శులుగా లాసింగారి భూమయ్య, నాగం రాజేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా ఆకారం రమేష్ మాదిగ, గొనేవార్ మారుతి మాదిగ, రొడ్డ ప్రవీణ్ మాదిగ ఎన్నికయ్యారు.

అల్లరి మూకలను నియంత్రించాలి



నిజామాబాద్‌అర్బన్: విద్యార్థినులను వేధిస్తున్న అల్లరి మూకలను నియంత్రించాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ నగర అధ్యక్షుడు అఖిల్ అన్నారు. గురువారం ఆర్‌అండ్‌బీ వసతి గృహంలో ఆయన మాట్లాడారు. వేధింపులు తాళలేక అమ్మాయిలు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేధింపులతోనే క్షత్రియ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థి స్నేహ తివారి బలవన్మరణానికి పాల్పడిందన్నారు.మహేష్,సుజిత్, లోకేష్ పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన



నిజామాబాద్‌నాగారం: ట్రాన్స్‌జెండర్లు, సెక్స్ వర్కర్లకు ఓటర్ నమోదుపై మున్సిపల్ కమిషనర్ మకరందు అవగాహన కల్పించారు. గురువారం న్యూఅంబేడ్కర్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కుల సంఘాలకు నిధులు మంజూరు



నిజామాబాద్‌నాగారం: నగరంలో పలు కుల సంఘాల అభివృద్ధికి అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా నిధులు మంజూరు చేశారు. క్యాంపు కార్యాలయంలో నిధుల మంజూరు పత్రాలను గురువారం ఆయన అందజేశారు. పంచముఖి హనుమాన్ ఆలయం షెడ్డుకు రూ.10లక్షలు, మేదరి సంఘానికి రూ.10లక్షలు, ఆటోనగర్‌లోని బైతులమాల్ సంఘానికి రూ.10లక్షల చొప్పున మంజూరు చేశారు. మాజీ మేయర్ ఆకుల సుజాత, కార్పొరేటర్లు మల్లేష్‌యాదవ్, శివచరణ్, నాయకులు సుజిత్‌సింగ్‌ఠాకూర్, రవిచందర్, సత్యప్రకాష్, కులచారి సంతోష్, పద్మ పాల్గొన్నారు.

డిమాండ్లను నెరవేర్చాలి

నిజామాబాద్‌అర్బన్: సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేటి వినోద్ అన్నారు. ధర్నాచౌక్‌లో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపడుతున్న ధర్నాకు గురువారం ఆయన మద్దతు తెలిపారు. రాజు, ప్రసాద్, అంజయ్య, విజయ్, సురేందర్, అంబదాస్ రావు, భూపేందర్ పాల్గొన్నారు.

ధరలను నియంత్రించలేని ప్రభుత్వాలను గద్దెదించాలి



ఖలీల్‌వాడి: ధరలను నియంత్రించలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రదర్శన నిర్వహించి ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. నూర్జహాన్, మల్యాల గోవర్ధన్, పెద్ది సూరి, కటారి రాములు, పి మహేష్, ధ్యారంగులా కృష్ణ, నల్వాల నరసయ్య, మునీర్ అహ్మద్ పాల్గొన్నారు.